రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలి: డీఏఓ శ్రవణ్‌కుమార్

రైతుబీమా దరఖాస్తులను స్వీకరిస్తున్న డీఏఓ

కొండమల్లేపల్లి, జూలై 31 : రైతుబీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఏఓ పి. శ్రవణ్‌కుమార్ అన్నారు. మం డలంలో కొల్ ముంతల్‌పహాడ్ రైతు వేదికలో రైతుబీమా నమో దు ప్రక్రి యను బుధవారం ఆయ న ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు 18– 59 యేండ్ల రైతులు జూన్ 28 ముందు వరకు డిజి టల్ సంతకం అయి ఉండి కొత్త పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు బీమా కు దర ఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రతిరోజు రైతు వేదికల వద్ద ఏఈఓలు రైతులకు అందుబా టులో ఉంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండో విడుత రైతు రుణమాఫీ నిధులు విడు దల చేసినందున రుణమాఫీ అయిన రైతులం దరూ పంట రుణాలను రెన్యువల్ చేసుకోవా లని తెలిపారు. ఆయన వెంట ఏఓ వెంకన్న, ఏఈఓ సర్దార్ ఉన్నారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురికి రిమాండ్

- కేజీన్నర గంజాయి, బైక్ స్వాధీనం

నీలగిరి, జూలై 31: గంజాయి విక్రయి స్తున్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి కేజీన్నర గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకు న్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కొలను శివరాంరెడ్డి వివరాలు వెల్లడిం చారు. కనగల్ మండలం దర్వేశిపురం గ్రామం లోని వేద ఫంక్షన్‌హాల్‌వద్ద నలుగురువ్యక్తుల గంజాయి అమ్ముతున్నట్లు సమాచారంతో కన గల్ ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో వెళ్లి అక్కడున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. నల్లగొండ పట్టణానికి చెందిన పెద్దగోని అరవింద్, గుర్రంపోడ్ మండలం చేపూర్‌కు చెందిన సీత వంశీ, కొమ్ము అనిల్, కనగల్ మండలం జి.యెడవల్లికి చెందిన చిన్న పాక అరుణ్‌కుమార్‌గా గుర్తించినట్లు తెలి పారు. జైల్‌లో ఉన్న పేరం గణేశ్‌తో నలుగు రుతో పాటు సంకటి రవికిరణ్ గతంలో పరి చయం కాగా వారందరూ కలిసి గణేశ్ ఇచ్చిన సమాచారంతో విశాఖపట్నంలో గంజాయిని కొనుగోలు చేసి ఇక్కడకు తెచ్చి విక్రయిస్తుం డగా అరెస్టు చేసినట్లు తెలిపారు. అయితే పేరం గణేశ్ ప్రస్తుతం జైల్‌లో ఉండగా రవికి రణ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. మిషన్ పరి వర్తన్ కార్యక్రమంలో భాగంగా 20 మంది బాధితులను గుర్తించి వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.

గంజా నియంత్రణకు పోలీస్ కంట్రోల్ రూమ్

ఎస్పీ ఆదేశాల ప్రకారంగా నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి నియంత్రణకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి విక్ర యిస్తున్నా, కొనుగోలు చేసినట్లు తెలిస్తే 8712670266కు ఫోన్ చేసి చెప్పాలని అన్నారు.

సమావేశంలో చండూర్ సీఐ వెంకటయ్య, కనగల్ ఎస్ఐ రామకృష్ణ, సిబ్బంది రమేశ్, సురేశ్, వెంకన్న, వీరయ్య, సర్వరాజ్ ఖాన్, వెంకట్‌రెడ్డి, జానయ్య ఉన్నారు.

విద్యార్థులకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: సీఐ ధనుంజయ్

విజేతలను అభినందిస్తున్న సీఐ ధనుంజయ్,ఎస్ఐ శివప్రసాద్, ప్రిన్సిపాల్

గుర్రంపోడ్, జూలై 31: విద్యా ర్థులు చెడు వ్యసనాలకు దూర ంగా ఉండాలని కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్ అన్నారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. జిల్లాను డ్రగ్స్ రహి తంగా మార్చడమే తమ లక్ష్యమని అన్నారు. డ్రగ్స్ తీసుకునే వారి వివరాలను 87126 70266 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.అనంతరం డ్రగ్స్‌ను ఏ విధంగా అరికట్టాలనే విషయంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు అందజే శారు. ఆయన వెంట ఎస్ఐ బి.శివప్రసాద్, ప్రిన్సిపాల్ ఎ.అపర్ణ, ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి, జూలై 31: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం సాయంత్రం మండ లంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చింతకుంట్ల గ్రామంలోని దేశ్‌ముఖ్‌కుంటకు చెందిన ఏకుల రమేశ్(36) టిప్పర్ డ్రైవర్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. పని ముగించుకుని సాయంత్రం బైక్‌పై కొండమల్లే పల్లి నుంచి స్వగ్రామం వెళ్తుండగా చిన్నఅడిశ ర్లపల్లి గ్రామ సమీపంలో హైవేపై గుర్తు తెలి యని వాహనం ఢీ కొనడంతో తలకు గాయా లయ్యాయి. దాంతో 108లో ప్రభుత్వ ఆస్ప త్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందా డని ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపారు. మృతుడికి ముగ్గురు అమ్మాయిలు, కుమారుడు ఉన్నారు.

కుట్టు మిషన్ల అందజేత

చిట్యాల, జూలై 31 : నల్లగొండ లయన్స్ క్లబ్ వారి సహకారంతో స్థానిక జడ్పీహెచ్ఎ స్‌కు రెండు కుట్టు మిషన్లు, టై, బెల్టులు, బ్యాడ్జిలు, జామెట్రీ బాక్సులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ విద్యార్థులకు వస్తువులను అందజేయడం పట్ల క్లబ్‌ను అభినందించారు. కార్యక్ర మంలో హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, క్లబ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కేవీ ప్రసాద్, రీజినల్ చైర్మన్ ఆమంచి రాజలింగం, జోనల్ చైర్మన్ చిలుకూరి రామక్రిష్ణ, గట్టుపల్లి అశోక్‌రెడ్డి, డాక్టర్ పుల్లారావు, వీరవెల్లి సత్య నారాయణ, కౌన్సిలర్లు రెముడాల లింగ స్వామి, కోనేటి కృష్ణ, జిట్ట చంద్రకాంత్, సాగర్ల గోవర్ధన్, పొన్నం లక్ష్మయ్య, గంట శ్రీనివాస రెడ్డి, వనం నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు అందజేస్తున్న చైర్మన్ వెంకట్‌రెడ్డి

సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వినతి

మాడ్గులపల్లి, జూలై 31:మండలకేంద్రం లోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవ నాలు ఏర్పాటు సీపీఎం ఆధ్వర్యంలో చేయా లని డిప్యూటీ తాసీల్దార్ వరప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. తాసీల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ, అగ్రికల్చర్ ఉపాధి హామీ, సంఘ బంధం కార్యాలయాలు అద్దె భవనాల్లో కొన సాగుతున్నాయని, మండలంగా ఏర్పడి 8 సంవత్సరాలైనా ఇప్పటివరకు కొత్త భవనా లను నిర్మించకపోవడమేంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,అశోక్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీకర్, నర్సిరెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పాస్‌పోర్ట్ పోయినది
పోల శ్రీనివాసులు, S/o. పోల చంద్రయ్య, ఇ.నెం. 4-40, చేపూర్ గ్రామం, గుర్రంపోడు మం॥, నల్లగొండ జిల్లా నివాసికి చెందిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ (No: T4750893) చేపూర్ నుండి గుర్రంపోడు బైక్ పైన ప్రయాణిస్తుండగా పోయినది. దొరికిన వారు సంప్రదించగలరు.
9441581975

SSC మెమో పోయినది
★బొక్క సరిత D/o బొక్క సాగర్‌రెడ్డి లేట్, ఇ.నెం. 1-1-500, నెహ్రూనగర్, సూర్యపేట అను పేరుగల SSC మెమో సూర్యపేట నుండి MRO ఆఫీసుకు వెళుతుండగా మార్గం మధ్యలో పోయినది. దొరికినవారు సంప్ర: సెల్: 8096374155
NLG-000

CHANGE OF NAME
★ I, MANDADHI VENKATA NAGESHWAR RAO, S/o. MANDADHI RAMA RAO, R/o. H.No. 1-4-249/102/1/B/19/1/A, Balaji Nagar, Suryapet, Suryapet Dist., TG-508 213. Changed My Name as MANDADHI NAGESHWAR RAO, S/o. MANDADHI RAMA RAO.
TT-000000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

విద్యార్థులను అల్పాహారం గురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూలై 31: ప్రభు త్వ పాఠశాలల్లో, సంక్షేమ వసతిగృ హాల్లో విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని శ్రీనివాస్‌నగర్ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశా లను బుధవారం ఆయన సందర్శిం చారు. విద్యార్థులకు ఉదయం అంది స్తున్న అల్పాహారాన్ని పరిశీలించి నాణ్యత లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు ఉదయం పెట్టే అల్పాహారం లిస్టును, బుధవారం లిస్టును తనకు అందించాలని ఆదేశించారు. అనం తరం హాస్టల్ పరిసరాలను పరిశీలించి విద్యా ర్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా తనకు తెలి యజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, ఉపా ధ్యాయులు ఉన్నారు.

వంద అడుగుల జాతీయ జెండా నిర్మాణ పనుల పరిశీలన

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినో త్సవం సందర్భంగా పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో చేప డుతున్న వంద అడుగుల జాతీయ జెండా స్థూపం నిర్మాణ పనులను ఎమ్మెల్యే బుధవారం పరిశీలించారు. స్థూపం నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే పాత జిమ్ ఏరియాను పూర్తిగా తొలగించి కొత్తగా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

టీటీడీ స్థలంలో అధికార పార్టీ నాయకుడి అక్రమ నిర్మాణం

- అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

చిట్యాలలో టీటీడీ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణం

చిట్యాల, జూలై 31: మండలకేంద్రం లోని టీటీడీ (తిరుమల తిరుపతి దేవ స్థానం) స్థలంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకుడు అక్రమ నిర్మాణం చేస్తుండగా రెవెన్యూ అధి కారులు బుధవారం అడ్డుకున్నారు. చిట్యా లలోని భువనగిరి రోడ్డులో టీటీడీ కల్యాణ మండపం నిర్మాణం కోసం ప్రస్తుత శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో 23 యేండ్ల క్రితం చిట్యాలలోని వ్యాపారస్తుల వద్ద కొంత డబ్బు వసూలు చేసి ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన ఉమ్మడి భూమిని కొనుగోలు చేశారు. అయితే అప్పట్లో నిర్ణయించిన ధర ప్రకారం మరి కొంత డబ్బులు చెల్లించాల్సిన ఉందనే కారణంతో ఆ భూమిని సదరు వ్యక్తులు టీటీడీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయలేదు. దాంతో ఆ భూమి రికా ర్డుల ప్రకారం వారి పేరు మీదనే వస్తున్నట్లు తెలుస్తున్నది. ఈక్రమంలో ఆ భూమి యజ మానులకు సంబంధించిన వారసుడు కొంత స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టాడు. విష యంపై కొందరు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో తాసీల్దార్ కృష్ణ సదరు నిర్మాణాన్ని బుధవారం పరిశీలించి వెంటనే నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆదేశించారు. కాగా అనుమతులు లేకుండా తీసుకున్న నల్లా కనెక్షన్‌ను బుధవారం సాయంత్రం మున్సిపల్ సిబ్బంది తొలగించారు.

నిర్మాణాన్ని నిలిపివేశాం : తాసీల్దార్ కృష్ణ

అక్రమ నిర్మాణాన్ని నిలిపివేశాం. సదరు వ్యక్తి ఆ స్థలం తనదేనని, టీటీడీ పేరు మీద లేదని తెలిపాడు. అయినప్పటికీ తమకు అంది న ఫిర్యాదు మేరకు నిర్మాణాన్ని నిలిపివేశాం. రికార్డులను పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటాం.

హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నల్లగొండ జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

రామగిరి, జూలై 31 : హాస్టళ్లలో విద్యార్థులు సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం కలె క్టరేట్‌లో సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ పదిరోజులుగా జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేస్తే విద్యా ర్థులు నాణ్యమైన బియ్యం సరఫరా చేయకపో వడంతో విద్యార్థులు అర్ధకాలితో అలమటిస్తు న్నారని ఆవేదనవ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టళ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. సమస్యలపై విద్యార్థులు హాస్టల్ హెచ్‌డబ్ల్యూఎస్ (వార్డె న్స్)ను ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నారని ఆరోపిం చారు. అనంతరం హాస్టళ్ల సమస్యలపై వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు రమేశ్, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ పాల్గొన్నారు.

- చిట్యాల : సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమ స్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ నాయ కులు వంటిపాక కృష్ణ, బొల్లు రవీందర్ డిమాండ్ చేశారు. ఉరుమడ్లలోని బీసీ హాస్ట ల్‌లో నీటి ట్యాంకు పగిలిపోవడంతో నీరు లేక హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా రని, పెద్దకాపర్తి హాస్టల్‌లో మరుగుదొడ్లు, రూములలో డోర్లు కిటికీలు లేవని, ఫ్యాన్లు లేవని వారు ఆరోపించారు. వెంటనే విద్యా ర్థుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో దండు రవి, బాబురావు, గాదె ఎల్లేశ్ పాల్గొన్నారు.

తెలంగాణ ఆటోమోటార్స్ ట్రేడ్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

ఎన్నికల్లో పాల్గొన్న సభ్యులు

మిర్యాలగూడటౌన్,జూలై 31: మిర్యాలగూడ బస్టాండ్ ఆటో యూనియన్ ఎన్నికలు స్థానిక ఎన్నెస్పీ క్యాంపులో బుధవారం నిర్వహించారు. బీఆర్‌టీయూ అనుబంధ సంస్థ తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి మహ్మద్ నాజర్ అలీ మీర్జా, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వేజ్, పట్టణ ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు చోటు ఆధ్వ ర్యంలో ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్ని కల్లో అధ్యక్షుడిగాగా గబ్బర్‌సింగ్ అలియాస్ గొర్రె సైదులు, ఇన్‌చార్జిగా యూసుఫ్, ఉపాధ్య క్షుడిగా ఫర్వేజ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్ర మంలో యూనియన్ మండలాధ్యక్షుడు భాస్కర్, ప్రధానకార్యదర్శి అఖిల్, మాజీ అధ్యక్షుడు మహమూద్‌బాయి, సభ్యులు రవి, సైదులు, రవి, ప్రశాంత్, గిరి, ధనుంజయ పాల్గొన్నారు.

‘సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి’

నాంపల్లి, జూలై 31 : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి తరుణ్ అన్నారు. మండ లంలోని నామానాయ క్‌తండాలో బుధ వారం వైద్య సిబ్బంది ఇంటింటికీ జ్వరం సర్వే నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. కార్యక్రమంలో వైద్యా సిబ్బంది నవీన్, పార్వతి, షేక్ నజీరా, పద్మ, చెన్నమ్మ,అరుణ ఉన్నారు.

‘మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం’

నార్కట్‌పల్లి, జూలై 31 : మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యమని టీం సభ్యుడు నర్సింహ విద్యార్థులకు సూచించారు. జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మండలంలోని అక్కెనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవ గాహన సదస్సు ఏర్పాటు చేశారు. విద్యా ర్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకూ డదని, ఎవరైనా అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే ఎదురించాల్సిన బాధ్యత మనందరిపై ఉంద న్నారు.

రైతుల బారులు


బ్యాంకు వద్ద బారులు తీరిన రైతులు

తిరుమలగిరి(సాగర్), జూలై 31: రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీలో భాగంగా రెండో విడుతలో రైతులకు రుణమాఫీ చేయడంతో రైతులు ఒక్కసారిగా మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకుకు తరలివచ్చారు. కొన్ని రోజుల నుంచి బ్యాంక్ సర్వర్ స్లో కావడంతో ఒక్కొక్క రైతు వివరాలు పరిశీలించాలంటే పదిహేను నిమిషాల సమయం పడుతుండడంతో రైతులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బుధవారం 500 నుంచి 600 మంది రైతులు బ్యాంకుకు రావడంతో రైతులు రోడ్డు వరకు క్యూలైన్‌లో నిలబడ్డారు. ఒక్కసారిగా అధిక సంఖ్యలో రైతులు రావడంతో ప్రతి ఒక్కరి వివరాలను తెలపాలంటే చాలా సమయం పడుతుందని బ్యాంక్ మేనేజర్ తెలిపారు.

ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరాజు

శ్రీనివాసరాజు

రామగిరి, జూలై 31: నల్లగొ ండలో ని ప్రభుత్వ మహి ళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫె సర్ కపి వాయి శ్రీని వాసరా జును నియమిస్తూ విద్యా శాఖ కమిషనర్ దేవసేనా బుధవారం ఉత్త ర్వులు జారీచేశారు. శ్రీనివా సరాజు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల గోల్కొ ండలో పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వస్తున్నారు. గురు వారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమా చారం. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్‌శ్యాం చండూరు ప్రభు త్వ డిగ్రీ కళాశా లకు బదిలీ అయ్యారు. అలాగే ఉమెన్స్, ఎన్‌జీ కళాశాలల్లో వివిధ విభాగాల్లో 42 మంది అధ్యాపకులు వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారు.

ఉమెన్స్ కళాశాల ఇంగ్లిష్ అధ్యాపకుడు యాదగిరికి డాక్టరేట్

యాదగిరి

రామగిరి/ మునుగోడు, జూలై 31: నల్లగొండ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళా శాల ఇంగ్లిష్ అధ్యా పకుడు జి.యాదగి రికి ఆచార్య నాగా ర్జున యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం నుంచి డాక్టరేట్ పొందారు. ‘ Girish Karnad’s Seleet Plays – A Critical Study’ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ అంజేచేశారు. కాగా బుధవారం జరి గిన సాధారణ బదిలీల్లో ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాలియాకు బదిలీపై వెళ్లారు. డాక్టరేట్ రావడంతో బుధవారం సాయంత్రం కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్‌శ్యాంతోపాటు సహచార అధ్యాపకులు ఆయనకు శాలువాతో సత్కారించి అభినంద నలు తెలిపారు. తనకు వచ్చిన డాక్టరేట్‌ను మునుగోడు వాసి తన తండ్రి మీసాల మల్ల య్యకు అంకితం ఇస్తున్నట్లు యాదగిరి వెల్ల డించారు.

ఉమెన్స్ కళాశాలలో అదనపు గదులకు రూ. కోటి మంజూరు

రామగిరి, జూలై 31: నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణాలకు రూ. కోటి మంజూర య్యాయి. బుధవారం వరకు ఇక్కడ ప్రిన్సి పాల్‌గా పనిచేసిన మంత్రి కోమటిరెడ్డి వెంక ట్‌రెడ్డి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్(ఎస్‌డీ ఎఫ్) నుంచి అందచేసినట్లు తెలిపారు. దాంతో విద్యార్థినులకు మౌలిక వసతులు పెరుగుతాయని తెలిపారు. పరిపాలన అను మతులు కూడా వచ్చినట్లు తెలిసింది.

ఆర్టీసీ డిపో కార్మికులకు ఆటల పోటీలు

నార్కట్‌పల్లి, జూలై 31 : ఆర్టీసీ సిబ్బందికి పని ఒత్తిడి తగ్గించడానికి నార్కట్‌పల్లి డిపోలో బుధవారం క్రీడ పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిపోలో కార్మికులు, బస్ డ్రైవర్లు, కండక్టర్లు ఆటలు ఆడారు. విజే తలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆర్టీసీ ప్రారంభించిన ‘లక్షే లక్ష్యం’కార్యక్ర మంలో భాగంగా సిబ్బందికి ఒత్తిడి తగ్గించ డానికి పోటీలు నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు.

‘ఏఎమ్మార్పీ కాల్వతో చెరువులను నింపాలి’

గుర్రంపోడ్, జూలై 31: ఏఎమ్మార్పీ కాల్వతో మండలంలోని చెరువులను నింపా లని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వనమాల కామేశ్వర్ డిమాండ్ చేశారు. రెండేండ్లుగా వర్షాలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, భూగర్భజ లాలు అడుగంటాయన్నారు. చాలా మంది రైతులు తమ వ్యవసాయ బోర్లు పోయాక బత్తాయి తోటలను కాపాడుకోలేక పోయా రని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఏఎమ్మార్పీ కాల్వ ద్వారా చెరువును నింపి ఇప్పటి పంటలకైనా నీరు అందించాలని అన్నారు.

రేపు మాసకళ్యాణం

నకిరేకల్, జూలై 31 : పట్టణంలోని రామ లింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మాసశివరాత్రి సందర్భంగా మాసకల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 గంటలకు అభి షేకం, 10 గంటలకు రుద్రహోమం, 11 గంటలకు పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు.

ఐసీడీఎస్‌లో మార్పులపై అవగాహన కలిగి ఉండాలి

- నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల

నల్లగొండలో మాట్లాడుతున్న సీడీపీఓ తూముల నిర్మల

నీలగిరి, జూలై 31: చిన్నారుల పూర్వ విద్య, గర్భిణులు, బాలింతలకు కోసం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్ర మాలు, మార్పులపై ప్రతి టీచర్ అవగా హన కలిగి ఉండాలని నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల సూచించారు. స్థానిక రవీంద్రనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చర్లపల్లి సెక్టార్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పూర్వ విద్యను అందించేందుకు కొత్త కార్యక్రమాలను తీసుకొచ్చారని చెప్పారు. అలాగే ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని సూచిం చిన విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో చర్లపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ పార్వతి, టీచర్లు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి: సీడీపీఓ

మాడ్గులపల్లి : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ చంద్రకళ సూచిం చారు. మండలంలోని పాములపాడు అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నేటి నుంచి ఈ నెల 7 వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూప ర్‌వైజర్ రజిని, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తల్లులు, బాలికలు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

రమణారెడ్డి (ఫైల్)

దామరచర్ల, జూలై 31: కుటుంబ కలహాలతో ఉరేసు కొని వ్యక్తి ఆత్మహత్య చేసుకు న్నాడు. ఘటన మండల కేంద్రంలో మంగళవారం జరి గింది. వాడపల్లి ఎస్ఐ రవికు మార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కంచరకుంట్ల రమణా రెడ్డి (39) దామరచర్లలోకొ న్నేండ్లుగా పాత ఇనుప కొట్టు నడుపుతు న్నాడు. ఈ క్రమంలో ఆర్థిక సమస్యల నేప థ్యంలో భార్యాభర్తల మధ్య జరిగిన గొడ వంలో రమణారెడ్డి గాయప డ్డాడు. దాంతో మనస్తాపంతో గదిలో వెళ్లి ఫ్యానుకు చీరతో ఉరే సుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ దవాఖా నకు తరలించారు. మృతుడి పెద్దమ్మ కొడుకు చిట్యాల మధు సూదన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

‘మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై ఆరోపణలు సరికాదు’

తిరుమలగిరి(సాగర్), జూలై 31: రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన ఆరోపణలు సరికాదని బీఆర్ఎస్ యువ నాయకుడు రంగసాయి అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్‌ను అందించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై మంత్రి వెంకట్‌రెడ్డి అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. దామరచర్లలో థర్మల్ ప్లాంట్ నిర్మాణంతోపాటు సూర్యాపేట జిల్లాలో కలెక్టర్ బంగ్లా, మెడికల్ కాలేజ్, ఏరియా ఆసుపత్రి వంటివి చూస్తేనే సూర్యాపేట జిల్లా ఏవిధంగా అభివృద్ధి చెందిందో అర్థమవుతుందన్నారు. అసత్య ఆరోపణలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలన్నారు.

కార్లు ఢీ కొని నలుగురికి గాయాలు

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారులు

నందికొండ, జూలై 31 : ఎదురెదురుగా రెండు కార్లు ఢీ కొనడంతో నలుగురికి గాయా లయ్యాయి. ఈఘటన నాగార్జు నసాగర్‌లో మూలమలుపు వద్ద బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి మాచర్లకు, మాచర్ల నుంచి హైదరాబాద్‌కు పోతున్న రెండు కార్లు హిల్‌కాలనీ కంకర మిల్లు సమీపంలోని ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఆయా కార్లలో ప్రయాణిస్తున్న నాగలక్ష్మి, దినకర్, సిద్ధార్థ, రాజు, సతీశ్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక కమలా నెహ్రూ ఏరియా దవాఖానకు తరి లించి చికిత్సను అందించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.

ఆకారంలో శ్రమదానం

ఆకారంలో శ్రమదానం చేస్తున్న యువకులు

శాలిగౌరారం, జూలై 31 : మండలంలోని ఆకారం గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫా ర్మర్ వద్ద పిచ్చి చెట్లు పెరిగి తీగలు అల్లుకు న్నాయి. దాంతో గ్రామ యువకులు తీగలను తొలగించి శుభ్రం చేశారు. అలాగే మంచినీళ్ల ట్యాంకు వద్ద శుభ్రం చేసిన యువకులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో భిక్షం, నర్సింహ, మనోజ్, సునీల్, బన్ని, జ్యోతిరాజ్, జయరాజ్ ఉన్నారు.

చలో అసెంబ్లీని అడ్డుకునేందుకు ఎక్కడికక్కడ అరెస్టులు

వన్ టౌన్‌లో నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, నాయకులు

రామగిరి, జూలై 31: సివిల్ సప్లయ్ హమాలీ, మధ్యాహ్న భోజనం, రవాణా రంగంలో పనిచే స్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాం డ్‌తో ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో బుధవారం నిర్వ హించే ‘చలో అసెంబ్లీ’కి తరలివెళ్లే ఆయా సంఘాల నాయకులు, కార్మికులను పోలీసులు ముందస్తుగానే అరెస్ట్ చేశారు. తెల్ల వారు జామునుంచే ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డితోపాటు పలువురు నాయకులు విశ్వనాథుల లెనిన్, హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.వెంకన్న, యాదయ్య, శ్రీను, రవి, నాగ రాజు, పలువురు కార్మికులను అరెస్ట్ చేసి నల్ల గొండ వన్‌టౌన్‌కు తరలించారు. జిల్లా వ్యాప్తంగా ముందస్తు అరెస్టులు జరిగాయి.

అనుమానాస్పద స్థితిలో రోడ్డు ప్రమాదం..ఇద్దరికి గాయాలు

మునుగోడు, జూలై 31 : మండలంలోని కొంపల్లి గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదం పలు అనుమానాలను రేకేతిస్తుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఆ గ్రామానికి చెందిన గంజి శివకు ,గంజి పరమేశ్‌తో కొన్ని ఏండ్లుగా భూమి వివాదం కొనసా గుతున్నది. ఈ విషయంపై బుధవారం పెద్ద మనుషులు ఇరువురిని పిలిపించి మాట్లాడే ప్రయత్నం చేశారు. కానీ ఏకాభిప్రాయం రాకపోవడంతో తిరిగి హైదరాబాద్‌లో ఉంటున్న ఇరు వురు మధ్యా హ్నం బయల్దేరారు. పరమేశ్ తనతో పాటు వచ్చిన ఫ్రెండ్స్‌తో కలిసి బైక్‌పై వెళ్తుం డగా,గంజి శివ కారులో బయల్దేరాడు. ప్రయాణంలో రోడ్డు మీద ఇరువురి మధ్య ఏమైందో తెలియదు కానీ గ్రామ శివారులోని ఆంజనేయఆలయ సమీపంలో శివ కారు అదుపు తప్పి రోడ్డు కిందకు దిగింది. బైక్‌పై వెళ్తున్న పరమేశ్‌కు, వెనుక కూర్చున్న వ్యక్తి కూడా స్వల్ప గాయా లయ్యాయి. గ్రామస్తులు 108లో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ ప్రమాదం పై ఇప్పటి వరకు ఫిర్యాదు అందలేదని మునుగోడు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

హలో మాల చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ, జూలై 31: కేంద్రం ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెం ట్‌లో పెట్టే ఆలోచనను విరమించుకోవాలని కోరుతూ ఈనెల 8 నుంచి 13 వరకు చేపట్టే హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమానికి ప్రతి మాల పాల్గొని విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. బుధవారం పట్ట ణంలో చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాన్ని విడు దల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో లకు మారపు మధుబాబు, రమేశ్, పిట్టల భాగ్యమ్మ, వెంకటేశ్వర్లు, లింగయ్య, రొయ్య కిరణ్, సామ కోటయ్య, పవన్‌కల్యాణ్ తదిత రులు పాల్గొన్నారు.